న్యూస్ బాక్స్

16న జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు

సిరిసిల్ల టౌన్/ఇల్లంతకుంట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ క్రీడామైదానంలో ఈనెల 16న జిల్లాస్థాయి జూనియర్స్ బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని బుధవారం జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల కార్యదర్శి మామిడి శ్రీనివాస్‌లు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే బాలబాలికలు 2009ఏప్రిల్ 1లోపు జన్మించి ఉండాలని, బాలికలు 55 కేజీలు, బాలురులు 55కేజీల బరువు ఉన్నవారే అర్హులన్నారు. పోటీల్లో పాల్గొనే బాలబాలిక లు ఆధార్‌కార్డు, పదో తరగతి మెమో సర్టిఫికెట్‌తో జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీల్లో పాల్గొన్నాలని తెలిపారు. ఎంపికైనవారు ఈనెల 20నుంచి 23వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో ఓ విలేకరి తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి బియ్యం వితరణ చేశారు. కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచర్లగొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధి అంబేద్కర్‌నగర్‌కాలనీ వద్ద కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై అంబేద్కర్ చైతన్య యువజనసంఘం సభ్యుల వినతితో ఆర్టీసీ అధికారులు బుధవారం రిక్వెస్ట్‌స్టాప్‌ను ఏర్పాటు చేశారు. కాలనీతో పాటు సమీపంలోని కిష్టంపల్లి, ఓ ప్రైవేటుకళాశాల విద్యార్థులు బస్సులను ఆపకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారంటూ సభ్యులు రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, కామారెడ్డి ఆర్టీసీడిపో అధికారులకు విన్నవించగా స్టాప్‌నకు అనుమతించారు.

కోడికి కష్టకాలం

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

తెల్లకోడికి కష్టమొచ్చింది. బర్డ్‌ఫ్లూ వైరస్ దెబ్బకు కోడిని చూస్తేనే మీమాంసలో పడిపోతున్నారు. చికెన్ ప్రియులు దమ్ బిర్యానీలు, ఫ్రైలతో ఎంతో ఇష్టంగా తినేవారు సైతం బర్డ్‌ఫ్లూతో ఎందుకులే అని తగ్గించేశారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాలుగు రోజులుగా చికెన్ క్రయవిక్రయాలు పడిపోయాయి. ఇంట్లో కూరగాయలు లేకపోయినా, సాయంత్రం వేళ ఎవరైనా చుట్టం వచ్చినా సరదాగా చికెన్ తెచ్చుకునేవారు. ఆదివారం వచ్చిందంటే కోడి కూర వండాల్సిందే అన్నట్లుగా ఉండేది. ప్రస్తుతం వైరస్‌తో గడిచిన రెండురోజులుగా చికెన్ అమ్మకాలు పూర్తిగా పడిపోయాయని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజు సాధారణ చికెన్ సెంటర్‌లోనే 50 కోళ్ల వరకు అమ్మకాలు జరిగేవని, ప్రస్తుతం పది కోళ్లకు మించి అమ్మడం లేదని చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో బర్డ్‌ఫ్లూ ప్రభావం లేకపోయినా ఇతర ప్రాంతాల నుంచి ఎక్కువగా కోళ్లను జిల్లాకు దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. మరోవైపు ఆంధ్రా నుంచి కోళ్లను తెలంగాణకు రాకుండా కట్టడి చేసినా స్థానికంగా ఉన్న కోళ్లకు సైతం డిమాండ్ పడిపోయింది.





- బర్డ్ ఫ్లూ వైరస్‌తో కలకలం
- పడిపోయిన చికెన్ అమ్మకాలు
- నాటుకోడికి పెరిగిన డిమాండ్
- రైతులకు వైరస్‌పై అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారులు
- ఆంధ్రా నుంచి నిలిచిపోయిన సరఫరా
- జిల్లాలో 123 పౌల్ట్రీఫామ్స్
- 7.44 లక్షల వరకు కోళ్లు

జిల్లాలో 123 పౌల్ట్రీపాంలు..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 97 బాయిలర్, 28 లేయర్ ఫాంలు ఉన్నాయి. వీటి పరిధిలో ప్రతి సంవత్సరం 7.44 లక్షల కోళ్ల విక్రయాలు జరుగుతున్నాయి. వివిధ కంపెనీలకు చెందిన బర్డ్‌తో జిల్లాలో ఫాంలు కొనసాగుతున్న క్రమంలో బర్డ్‌ఫ్లూతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పటికే ప్రజల్లో పచ్చిమాంసం తినవద్దని, హాఫ్‌బాయిల్డ్ ఎగ్‌లు తినకూడదని వైద్యులు ప్రచారం చేస్తున్నా ప్రజలు మాత్రం బర్డ్‌ఫ్లూ భయానికి ఆందోళన చెం దుతున్నారు. జనవరి మాసంలో స్కిన్‌లెస్ చికెన్ రూ.240 వరకు అమ్మకాలు జరగగా, ప్రస్తుతం రూ.180 నుంచి రూ.200 వరకు ధర పడిపోయింది. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు క్రయవిక్రయాల్లో 50 రూపాయల

మిగతా 8వ పేజీలో

వదంతులను నమ్మవద్దు..

డాక్టర్ వి రవీందర్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి



బర్డ్‌ఫ్లూ వైరస్ గురించి కోళ్ల మరణాలపై వచ్చే వదంతులను నమ్మవద్దు. ఉడికించిన చికెన్, కోడి గుడ్లను సురక్షితంగా తినవచ్చు. పచ్చిమాంసం, హాఫ్ బాయిల్డ్ తినవద్దు. పౌల్ట్రీ రైతులకు శానిటైజ్ చేసుకోవడంపై అవగాహన కల్పించాం. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో వైరస్‌ను గుర్తించడం జరిగింది. దీని ద్వారా మన రాష్ట్రానికి వచ్చే కోళ్ల వాహనాలను పూర్తిగా పరిశీలించిన తరువాతనే అనుమతిస్తున్నాం. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు కోళ్ల వైరస్ బారినపడి ఎలాంటి మరణాలు సంభవించలేదు. వైరస్‌పై వదంతులు నమ్మకుండా చికెన్‌ను తినవచ్చు.

అమ్మకాలు పడిపోయాయి..

బైరగోని వెంకన్న, చికెన్ సెంటర్ నిర్వాహకుడు



ఆంధ్రాలో వచ్చిన బర్డ్‌ఫ్లూతో కోళ్ల మరణిస్తున్న ప్రభావం చికెన్ అమ్మకాలపై చూపుతోంది. నాలుగైదు రోజులుగా అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయి. పొరుగు రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ సోకుతోందనే ప్రచారానికి చికెన్‌ప్రియులు చికెన్ తినడం తగ్గించారు. చికెన్ సెంటర్ నిర్వహణ భారంగా మారింది. చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది.



అంగరంగ వైభవంగా మహా శివరాత్రి జాతర..

- సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
- ఏర్పాట్లను పరిశీలించిన రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి

7

పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఈవో

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- పోలీస్ శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం పాత్ర కీలకం
- ఎస్పీ అఖిల్ మహాజన్

8



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

జడ్పీ ఎన్నికల విధులపై శిక్షణ



శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్

సిరిసిల్ల, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల విధులు ఎన్నికల కమిషన్ నిబంధనలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ అందించారు. బుధవారం కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధులపై ఎంతో జాగ్రత్తగా ఉండాలని, నియమనిబంధనలు గుర్తించి స్పష్టమైన అవగాహనతో ఉన్నప్పుడే పొరపాట్లు జరగకుండా ఉంటుందని ట్రైనర్లు సూచనలు చేశారు. హ్యాండ్‌బుక్‌ను పూర్తిగా చదవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, పార్టీల గుర్తుల కేటాయింపు, ఓటింగ్‌విధానం, ఎన్నికల కోడ్ తదితర అంశాలను వివరించారు. శిక్షణలో జడ్పీ డిప్యూటీ సీఈవో గీత పాల్గొన్నారు.

పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన..

- డీఆర్‌డీవో శేషాద్రి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శేషాద్రి

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం కోసం వినియోగించే పౌష్టికాహారంతో పాటు పరిశుభ్రతపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి కోరారు. సిరిసిల్ల పట్టణంలోని సెర్ప్ కార్యాలయంలో బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏపీఎం, సీసీలకు ఆరోగ్యం, పౌష్టికాహారం పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి వెయ్యి రోజుల ప్రణాళికలో చేతులు శుభ్రంగా కడుక్కోవడంతో పాటు పౌష్టికాహారం తీసుకునే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. అంతేకాకుండా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టే పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లి కోళ్లను పెంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో గొట్టె శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, డీపీఎం, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రజిత

గంభీరావుపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ముచ్చర్ల, మల్లారెడ్డిపేట ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో రికార్డులను జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలోని రికార్డులను పరిశీలించారు. వాక్సినేషన్‌లో పిల్లలకు అందించే టీకాలు వారి వయసును బట్టి పిల్లలకు క్రమపద్ధతిలో, సరియైన రీతిలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరిపడా మందులు, కుక్క కాటు రేబిస్ వ్యాక్సిన్‌ను, పాము కాటు వ్యాక్సిన్ అన్ని ప్రాథమిక కేంద్రాల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనం రహదారి లోపాలను, అంబులెన్స్ వచ్చే విధంగా రహదారి మరమ్మతుల గురించి మండల ప్రజాపరిషత్ అధికారికి నివేదిక అందించవలసిందిగా వైద్యాధికారికి సూచించినారు. లింగంపేట వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సీహెచ్‌వో రమేష్, కార్తీక్, మాధవి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి..

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి రజిత అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె సందర్శించారు. కేంద్రంలోని రికార్డులు, మందుల నిల్వ ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వైద్యఆరోగ్య పథకాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. చిన్నారులకు టీకాలు వేయడంతో పాటు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంట డీడీవో వేణుగోపాల్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి సారియాఅంజుమ్, పీహెచ్ఎన్ రజిని, వైద్యసిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్‌లోని సమీప బంధువు బెస్త నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం రాత్రి పరామర్శించారు. నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడు నర్సయ్య ఎమ్మెల్యే సత్యంకు మేనమామ అవుతారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. నగదును అందించారు. ఆయన వెంట ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, కోరుట్లపేట తాజా, మాజీ సర్పంచ్ దేవానందం, మృతుడి కొడుకులు సురేందర్, కృష్ణ, దేవచంద్రం, నరేశ్ తదితరులు ఉన్నారు.

పదో తరగతి ఇంటర్నల్స్ పరిశీలన

చందుర్తి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్యాల, లింగంపేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను తనిఖీ బృందం బుధవారం పరిశీలించారు. తనిఖీ బృందం పరిశీలకులు ప్రధానోపాధ్యాయులు బాల సంకుల జితేందర్‌రావు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోవు పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించేందుకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరచ్చందర్, ఉమారాణి బృంద సభ్యులు మెట్ట మహేష్, ఈగ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

చందుర్తి,ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో నిర్మించనున్న శ్రీమల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన మోతే లచ్చయ్య అనే వ్యక్తి లక్షా 116 రూపాయల నగదును విరాళం గౌడసంఘ సభ్యులకు బుధవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన లచ్చయ్యను సంఘ సభ్యులు సన్మానించి అభినందించారు. గ్రామానికి చెందిన యాదవ సంఘం ఆధ్వర్యంలో రూ.50వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై మోతే బాబు,నాయకులు కత్తి తిరుపతి, గంగాధర్, పులి నారాయణ, మర్రి కృష్ణ, మార్త గంగాధర్, చిలుక భూమేష్, సిరికొండ మల్లయ్య, తిరుపతి, సురేష్, మట్కం తిరుపతి, దేవయ్య, పిట్టల బాబు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపాలి

- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జిల్లా ఇన్‌చార్జి కృష్ణవేణి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : భారత దేశంలోనే సభ్యత నమోదులో తెలంగాణ రాష్ట్రం ముందు వరసలో ఉందని కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జిల్లా ఇన్‌చార్జి కృష్ణవేణి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా విభాగం సభ్యత్వ నమోదుపై సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సభ్యత నమోదులో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. సెప్టెంబర్ 15 మహిళా కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం రోజు నుంచి సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి మహిళ నాయకురాలు విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వారికి అర్థమైన విధంగా వివరించాలన్నారు. రానున్న ఎన్నికలలో మహిళలు పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెల్ముల స్వరూపతిరుపతిరెడ్డి, మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, మాజీ కౌన్సిలర్ మడుపు శ్రీదేవి, నాయకురాలు గొట్టె రుక్మిణి, సత్య లక్ష్మి, హారిక, లత, సత్యప్రసన్న, రాజ్యలక్ష్మి, లహరి పాల్గొన్నారు.

మతోన్మాదుల దాడులను ప్రభుత్వం అడ్డుకోవాలి..

- సీపీఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు మతోన్మాదుల దాడులను అడ్డుకోవాలని సీపీఐ సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో కొందరు దేశ ద్రోహులు దేశ రక్షకులుగా చలామణి అవుతున్నారని ఆరోపించారు. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని సీపీఐ పార్టీ ఖండిస్తుందన్నారు. దళితులకు దేవాలయలోకి ప్రవేశం కల్పించిన మానవతావాది రంగరాజన్‌పై మతోన్మాదులు కక్ష కట్టి దాడులు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలోని లౌకికవాదులు మేధావులు రంగరాజన్‌కు అండగా ఉంటారని అన్నారు. రంగరాజన్‌పై దాడి చేసిన వ్యక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సవవేశంలో నాయకులు అజ్జ వేణు, నల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేసి ఓట్లు అడగాలి

- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లను అడగాలని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని అంకారపు ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సిరిసిల్ల నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్సీ ఎన్నికలపై సన్నాహక సమావేశాన్ని జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డబోయిన గోపీ అధ్యక్షతన నిర్వహించారు. అంజిరెడ్డి మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఇంక్రిమెంట్ ఇన్సూరెన్స్ చేయలేదని, అదే బీజేపీ ప్రభుత్వం చేసిందన్నారు. యువతను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన ఇంతవరకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీలో ఉన్న తనను గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లా కోర్టులో న్యాయవాదులను కలిసి ఓట్లను అభ్యర్థించడంతోపాటు బార్‌అసోషియేషన్‌లో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కో-కన్వీనర్ అడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు గరిపెల్లి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ కన్వీనర్ కారెడ్ల మల్లారెడ్డి పాల్గొన్నారు.

● వేములవాడ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన వేములవాడలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 12లక్షల 75వేల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందని, దీంతో చిన్న ఉద్యోగులకు సైతం ఎంతో వెసులుబాటు లభించిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, నాయకులు మార్త సత్తయ్య, గోపు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో న్యాయవాదులను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అంజిరెడ్డి

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

కరీంనగర్ లీగల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): తల్లీకూతురును హత్య చేసిన కేసులో నిందితుడు కొక్కిస వెంకటేశ్ (55)కు జీవిత ఖైదుతోపాటు 2,500 రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ జిల్లా జడ్జి బి.ప్రతిమ బుధవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా దండెపల్లికి చెందిన కొక్కిస వెంకటేశ్ అలియాస్ వెంకన్న బతుకుదెరువుకోసం హుజూరాబాద్‌కు వచ్చి జీవిస్తున్నాడు. అతడి మొదటి భార్య ముప్పై ఏళ్ల క్రితం విడాకులు తీసుకొని వెళ్లిపోయింది. అనంతరం కూతురు ఉన్న రమను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆటో నడుపుకుంటూ స్థానికప్రతాపవాడలో నివాసముంటున్నాడు. తరచూ భార్య, కూతురుతో ఆర్థిక విషయాల్లో గొడవలు జరుగుతుండేవి. దీంతోపాటు వివాహేతర సంబంధం ఉన్నట్లు అనుమానం పెంచుకున్నాడు. 21జనవరి 2021న రాత్రి భార్య రమ, కూతురు ఆమని (24) నిద్రిస్తుండగా ఇనుపపైపుతో తలలపై తీవ్రంగా గాయపరిచి చంపాడు. హుజూరాబాద్ పోలీసులు వెంకటేశ్‌పై కేసు నమోదు చేయగా ఏసీపీ కె.వెంకట్‌రెడ్డి దర్యాప్తు చేపట్టారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూలూరి శ్రీరాములు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి విచారించారు.

హత్యాయత్నం కేసులో భర్తకు ఏడేళ్ల జైలు

పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలితం గ్రామ పంచాయతీ పరిధిలోని పుట్టపల్లిలో 2016లో జరిగిన హత్యాయత్నంలో భర్త సిద్ధం చంద్రమౌళికి ఏడు సంవత్సరాల జైలు శిక్షను ఖరారు చేస్తూ పెద్దపల్లి అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీనివాసులు బుధవారం తీర్పునిచ్చారు. 2016లో పుట్టపల్లికి చెందిన సిద్ధం చంద్రమౌళి ఓ తగాదా విషయంలో భార్యపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అప్పటి పెద్దపల్లి ఎస్‌ఐ రాజ్‌కుమార్ కేసు నమోదు చేయగా 8 ఏళ్ల అనంతరం కోర్టులో విచారణ కొనసాగింది. ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టారు. ఈమేరకు పెద్దపల్లి సెషన్స్ జడ్జి శ్రీనివాసులు నిందితునికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

దుప్పి మాంసం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

గంభీరావుపేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ అడ్డగుట్ట ప్రాంతంలో దుప్పి మాంసాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని బుధవారం ఫారెస్ట్ అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. కోనరావుపేట మండలానికి చెందిన కొమురయ్య అనే వ్యక్తి ముస్తఫానగర్ గ్రామ సమీపంలో మాంసాన్ని అమ్ముతుండగా ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ డిప్యూటీ అధికారి అంజలి ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొనరావుపేట మండలానికి చెందిన గంట కొమురయ్య అనే వ్యక్తి దుప్పిని వేటాడి హతమార్చాడని వెల్లడించారు. దుప్పి మాంసాన్ని ముక్కలుగా చేసి ప్యాకెట్లలో కిలో చొప్పున అమ్ముతున్నట్టు అందిన పక్కాసమాచారం మేరకు ఆప్రాంతానికి వెళ్లి గాలించామన్నారు. అడ్డగుట్ట ప్రాంతంలోని ఓ చెట్టు కింద దుప్పి మాంసాన్ని కొమురయ్య విక్రయిస్తున్నట్టు గమనించి సిబ్బంది చాకచక్యంగా వెళ్లి పట్టుకున్నారని పేర్కొన్నారు. దాదాపు 33కేజీల దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడైన కొమురయ్యపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు వెల్లడించారు. వారి వెంట బీట్ ఆఫీసర్లు రమేష్, జ్యోతి తదితరులు ఉన్నారు.

వృద్ధుడి అదృశ్యం.. కేసు నమోదు



కట్ల పర్శయ్య (ఫైల్)

కోనరావుపేట, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): పింఛన్ డబ్బులు తీసుకొని వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై ప్రశాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన కట్ల పర్శయ్య(68) సోమవారం పింఛన్ డబ్బులు తీసుకొని వస్తానని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఆచూకీ కోసం ప్రయత్నించగా సిరిసిల్ల బస్టాండ్ ఆవరణలో సీసీ కెమెరా ఫుటేజ్ ప్రకారం కామారెడ్డి బస్సు ఎక్కి వెళ్లినట్లు గుర్తించారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వ్యక్తులు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ ప్రసాద్ రెడ్డి కోరారు.

కాలు జారిపడి ఒకరి మృతి

సుల్తానాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్డులో ఓవ్యక్తి స్నానాలగదిలో కాలుజారి పడిపోవడంతో గాయపడి మృతిచెందాడు. పట్టణానికి చెందిన మల్లేశం (58) బుధవారం స్నానంచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే అతన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

గ్రామాల వివరాలు 'మేరీ పంచాయత్'లో..



- పథకాలు, సేవల వివరాలకు ప్రత్యేక యాప్
- నిధులు, ఖర్చుల పారదర్శకతకు ప్రాధాన్యం

చొప్పదండి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఏదైనా పనుల వివరాలు కావాలని అడిగితే చెప్పేవారు ఉండరు. ఎవరైనా ప్రశ్నిస్తే సమాధానం చెప్పే వారు ఉండరు. విసుగు చెంది వివరాల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవాల్సిన పరిస్థితి ప్రజలకు ఉండేది. ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా కేంద్ర ప్రభుత్వం మేరీ పంచాయత్ యాప్ ప్రవేశపెట్టింది. గ్రామ పంచాయతీల అభివృద్ధి, ఇతర వివరాలు ప్రజలు తెలు సుకునేందుకు కేంద్ర ప్రభుత్వం యాప్ ను రూపొందించింది. పంచాయతీల ఆదాయ, వ్యయం విషయాల్లో పారదర్శకత పాటించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అందించే నిధుల వివరాలను పంచాయతీ కార్యాలయానికి వెళ్లకుండానే ప్రజలు ఈ యాప్‌లో పరిశీలించవచ్చు. ఈ యాప్‌ను 2019 లో కేంద్ర ప్రభుత్వం రూపొందించగా సాంకేతిక కారణాలతో పూర్తిస్థాయిలో అందుబాటులకు తీసుకురాలేక పోయింది. ప్రస్తుతం ఈ యాప్ పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.

● గ్రామాల వివరాలన్నీ అందుబాటులో..



గ్రామ పంచాయతీల్లో విధుల వివరాలతోపాటు, కార్యదర్శి, గ్రామ కమిటీలు ఆస్తుల వివరాలు, జనాభా వివరాలు యాప్‌లో అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి యేటా పంచాయతీలకు మంజూరు చేసే నిధుల వివరాలు, పనులకు చేసిన ఖర్చు, పనులు ఏ దశలో ఉన్నాయో అనే వివరాలు యాప్‌లో నమోదై ఉంటాయి. పంచాయతీలకు మంజూరైన నిధులు కార్మికులు, సిబ్బంది వేతనాలు ఇతర ఖర్చులు యాప్‌లో పొందుపరిచారు. స్టేట్ ఫైనాన్స్, సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ నిధుల వివరాలు కూడా యాప్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటాయి.

● పనులు, నిధుల వివరాలు

పారదర్శక పాలనకు గ్రామ పంచాయతీల్లో వివిధ పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటారు. నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయడంతో గ్రామాల్లో పారదర్శక పాలన సాగుతుందని పాలకులు భావిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఎన్ని మంజూరయ్యాయో, పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, వాటి చెల్లింపులు ఎంత జరిగాయి అనేది ప్రజలు యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. గ్రామాలకు ప్రభుత్వాలు ఎలాంటి పనులను మంజూరు చేస్తుందో ఎంత ఖర్చు చేసిందో ప్రజలు తెలుసుకోవచ్చు. పనులను చేసే సమయంలో జీపీఆర్ఎస్ ద్వారా పనిని గుర్తించే అవకాశం ఉంటుంది. పనులకు కేటాయించిన డబ్బులను ఇతర గ్రామాలకు వినియోగించేందుకు వీలు లేకుండా ఉంటుంది. పాలకవర్గాలు ఏలాంటి పొరపాట్లు చేయకుండా ఉంటుంది. ప్రజాప్రతి నిధులు, అధికారులు తప్పుడు నివేదికలను రూపొందించే అవకాశం లేకుండా ప్రజలు ప్రశ్నించే వీలు యాప్ ద్వారా కలుగుతుంది. నిధుల దుర్వినియోగం జరుగకుండా, ఎంత మంజూరు అయ్యాయి ఎంత ఖర్చు చేశారనేది కూడా యాప్ ద్వారా ప్రజలు తెలుసుకోవచ్చు.

● యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి ఇలా

స్మార్ట్ ఫోన్‌లో ఉండే ప్లేస్టోర్ యాప్ లోకి వెళ్లి మేరీ పంచాయత్ పేరుతో వచ్చే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. లాగిన్ కాగానే రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామాన్ని ఎంపిక చేసుకోవాలి. గ్రామాన్ని ఎంపిక చేసుకున్న తర్వాత పంచాయతీకి సంబంధించిన అంశాలు కనిపిస్తాయి. జనాభా, ఆదాయ వ్యయాలు, చేపట్టిన పనులు, నిధులు తదితరాంశాలు అందులో అందుబాటులో ఉంటాయి. గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రతి కమిటీ వివరాలు, పనుల వివరాలు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

యజమాని ఇంట్లో కేర్ టేకర్ చోరీ

● నిందితుడి రిమాండ్



నిందితుడి అరెస్టు చూపుతున్న ఏసీపీ వెంకటస్వామి

కరీంనగర్‌క్రైం, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): యజమాని ఇంట్లో కేర్‌టేకర్ చోరీకి పాల్పడగా పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కరీంనగర్‌టౌన్ ఏసీపీ వెంకటస్వామి బుధవారం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. కరీంనగర్ సాయినగర్‌కు చెందిన రవికంటి అఖిల్ టవర్‌సర్కిల్‌లో ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తున్నాడు. ఈనెల 9న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి దైవదర్శనానికి వెళ్లాడు. బుధవారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటికి తాళం వేసి ఉన్నా వెనకవైపున కిటికీ పగులగొట్టి ఉంది. అనుమానంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని 98 గ్రాముల బంగారం కనిపించలేదు. బాధితుడు రెండో టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. తనఇంట్లో పని చేస్తున్న కేర్‌టేకర్‌పై అనుమానం ఉన్నట్లు పేర్కొన్నాడు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. అఖిల్ తండ్రి మనోహర్ ఆరోగ్యం బాగా లేకపోవడంతో గర్రెపల్లికి చెందిన బెజ్జంకి సంతోష్‌ను నాలుగు నెలల క్రితం కేర్‌టేకర్ నియమించుకున్నాడు. కుటుంబ సభ్యులులేని సమయంలో సంతోష్ ఇల్లంతా తిరుగుతుండేవాడు. ఇంటి వెనుకవైపు కిటికీకి గ్రిల్‌లేదనే విషయం గమనించాడు. అవకాశం కోసం చూసిన సంతోష్ యజమాని తిరుపతికి వెళ్లడంతో బీరువా తాళాలను పగులగొట్టి లాకర్‌లో ఉన్న 98 గ్రాముల బంగారం ఎత్తుకెళ్లాడు. అందులో కొంత విక్రయించి జల్సాలకు ఖర్చు చేశాడు. మిగతా బంగారం అమ్ముకునేందుకు కరీంనగర్‌లోని ఐబీచౌరస్తా వద్ద ఉండగా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 7.45 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని పట్టుకున్న రెండోటౌన్ సీఐ కె సృజన్‌రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్, కానిస్టేబుల్ రాజునాయక్, రాంకుమార్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

● ఇద్దరి మృతితో పోతిరెడ్డిపేటలో విషాదం



జూపాక శ్రీహరి(ఫైల్)

హుజూరాబాద్ రూరల్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): స్నేహితులిద్దరూ కలిసి సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లగా, మృత్యువు వారిని కాలువ రూపంలో కబళించింది. ఈ సంఘటన పోతిరెడ్డిపేట గ్రామంలో విషాదం నింపింది. గ్రామస్థులు, కుటుం బసభ్యులు తెలిపినవివరాల ప్రకారం.. జూపాక శ్రీహరి(45),రేణిగుంట సురేష్(30) మంగళవారం గ్రామశివారులోని ఉప కాలువలో ఈతకొట్టేందుకు వెళ్లారు. మొదట జూపాకశ్రీహరి కాలువలోకి దిగగా నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో కొట్టుకొని పోయాడు. గమనించిన సురేష్ వెంటనే కాపాడే ప్రయత్నంలో నీటిలోకి దిగగా అతనుసైతం నీటిప్రవాహానికి కొట్టుకొనిపోయాడు. గమనించిన గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొంతమంది గ్రామయువకులు సురేష్ మృతదేహాన్ని వెలికితీయగా, జూపాక శ్రీహరి మృతదేహం ఆచూకీలభ్యం కాలేదు. బుధవారం గ్రామశివారులో కాలువ వద్ద జూపాక శ్రీహరి మృతదేహం లభ్యమైంది. స్నేహితులిద్దరి మృత దేహాలను చూస్తూ కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య



రాధవ్వ (ఫైల్)

పెగడపల్లి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంచర్ల గ్రామానికిచెందిన దాసరి రాధవ్వ(85) వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలు భరించలేక వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాధవ్వ మంగళవారం రాత్రి తిని పడుకుందని, బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు లేచేసరికి ఇంట్లో లేకపోవడంతో చుట్టుపక్కల గాలిస్తుండగా, అదే గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బావిలోపడి మృతిచెందిందన్నారు. మృతురాలి కుమారుడు రాయమల్లు ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కేసు నమోదు చేశారు.

చందాల కోసం వచ్చి వృద్ధురాలి బంగారం చోరీ



ఊటపల్లిలో సీసీ ఫుటేజీలో రికార్డ్ అయిన యువతులు

కథలాపూర్, ఫిబ్రవరి 12(ఆంధ్ర జ్యోతి): కథలాపూర్ మండలం ఊటపల్లిలో అనాథాశ్రమం కోసం చందాలు వసూలు చేస్తున్నామని నమ్మించిన ఇద్దరు యువతులు బుధవారం గజ్జెల్లి భూదవ్వ(70) అనే వృద్ధు రాలి మెడలోంచి ఏడు తులాల బంగారం ఎత్తుకెళ్లారు. గ్రామస్థుల కథనం ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో గ్రామంలోకి ప్రవేశించిన యువతులు పలువురి ఇళ్లకు వెళ్లి చందాలు వసూలు చేశారు. అయితే ఎవరికీ రసీదు ఇవ్వలేదు. గజ్జెల్లి భూదవ్వ ఇంటికివెళ్లి చందారాయాలని అడిగిలోనికి చొరబడ్డారు. నోట్లో గుడ్డలు కుక్కి మెడపై ఉన్న ఏడుతులాల బంగారం ఎత్తుకెళ్లారు. బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు ఇంటి బయట గొళ్ళెంవేసి పారిపోయినట్టు బాధితురాలు తెలిపింది. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి విచారణ జరిపారు. గ్రామంలోని పలు సీసీ కెమెరాల్లో రికార్డైన ఫుటేజీనిపోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా బంగారం ఎత్తుకెళ్లిన యువతులు కోరుట్ల పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

రూ.3 వేల విలువైన మద్యం స్వాధీనం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో ఎస్‌ఐ రమాకాంత్ ఆధ్వర్యంలోని పోలీసులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. విక్రయించేందుకు నిల్వ చేసిన రూ.3 వేల విలువైన మద్యం స్వాధీనపర్చుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రమాకాంత్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి మద్యం అమ్మకాలు సాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో మద్యం విక్రయాలపై తమకు సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్‌ఐ రమాకాంత్ పేర్కొన్నారు.

రైలు ఢీకొని మృతి చెందిన వృద్ధుడి గుర్తింపు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలంలోని సాంబయ్యపల్లి గ్రామ పరిధిలో రైలు ఢీకొని మృతి చెందిన వృద్ధుడిని గుర్తించినట్టు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న సోమవారం కరీంనగర్- సుల్తానాబాద్ రైల్వేలైన్‌పై సాంబయ్యపల్లి వద్ద పట్టాలు దాటుతున్న వృద్ధుడిని కరీం నగర్ తిరుపతి వెళ్లే రైలు ఢీకొంది. వృద్ధుడి వివరాలు తెలియరాలేదు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులు గుర్తించి తమకు సమాచారం ఇచ్చారని తెలిపారు. కరీంనగర్ ఇరుకుల్ల గ్రామానికి చెందిన ఎగుర్ల లింగయ్య(74)గా గుర్తించామన్నారు. ఇతను మానకొండూరు మండలం లక్ష్మీపురం గ్రామంలోని తన అక్క రాజమ్మను చూడడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

మెట్‌పల్లిటౌన్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లిపట్టణంలోని బోయవాడకు చెందిన ఎల్ల అన్వేష్(35)అనే వ్యక్తి కొంత కాలంగా మానసికస్థితి సరిగా లేక బుధవారం తల్లిదండ్రులపై కత్తితో దాడి చేసినట్లు మెట్‌పల్లి ఎస్‌ఐ కిరణ్ కుమార్ తెలిపారు. అన్వేష్ తల్లి ఎల్లరమాదేవిపై దాడిచేయగా మెడ, చేతిభాగంలో గాయాలుకాగా తండ్రిగంగనర్సయ్యకు ఎడమ చేతివేలు భాగాలలో తీవ్రంగా గాయలైనట్లు ఎస్‌ఐ తెలిపారు. తండ్రి గంగనర్సయ్య ఫిర్యాదు మేరకు మెంటల్‌యాక్ట్, హత్యా యత్నం సెక్షన్లలో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు

రేషన్ బియ్యం పట్టివేత

వీణవంక, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆటోలో 5క్వింటాల్ల బియ్యం లభించాయన్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఆటో డ్రైవర్, ఓనర్ గంట గణేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తిరుపతి తెలిపారు.

రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్న మహిళ అరెస్టు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న గంట సమ్మవ్వను అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామా నికి చెందిన సమ్మవ్వ బుధవారం నిబంధనలకు విరుద్ధంగా పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తుండగా పట్టుకొని ఆమె వద్ద ఉన్న 1.5 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

బస్ షెల్టర్ నిర్మించరూ..

● బస్సు కోసం రోడ్డు పైనే పడిగాపులు ●గన్నేరువరం మండల కేంద్రంలో ప్రయాణికుల కష్టాలు



మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఓ షాపు మెట్ల పైన కూర్చొని బస్సు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

గన్నేరువరం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే పారువెల్ల, యాస్వాడ, చొక్కారావుపల్లి, మైలారం గ్రామాలకు వెళ్లే నాలుగు రోడ్ల ప్రధానకూడలివద్ద బస్సుషెల్టర్ కరువైంది. దీంతో ప్రయాణికులు ఎండైనా, వానయినా రోడ్డు పక్కన ఉన్న పలుదుకాణాలను ఆశ్రయిస్తున్నారు. బస్సులకోసం గంటల తరబడి వేచిఉండే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో నిత్యంవందలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడు వారిబాధ వర్ణనాతీతం. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు తమసామగ్రితో వేచి ఉండడానికి స్థలంలేక రోడ్డుపక్కన ఉన్న పలు దుకాణాల మెట్లపైన పెడుతూ నానాఅవస్థలు పడుతున్నారు. దుకాణాలు, హోటల్‌లవద్ద వేచి ఉంటే యజమానులు పక్కకువెళ్లాలని చెబుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాలుగురోడ్ల ప్రధానకూడలి వద్ద బస్‌షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గొర్రెగుండం అటవీ ప్రాంతంలో కలవరం

●పులి సంచారం వదంతులతో గ్రామస్థుల్లో భయాందోళన

మల్యాల, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం గొర్రెగుండం అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు వదంతులు రావడం స్థానికులను కలవరానికి గురి చేస్తోంది. కొడిమ్యాల మండలం శనివారంపేట నుంచి గొర్రెగుండం వచ్చే మార్గంలో మంగళవారం మనుబోతును పులి చంపి తిన్నట్లు వచ్చిన వదంతులతో ఈప్రాంతవాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీఅధికారులు మంగళవారం రాత్రి గ్రామంలో దప్పుచాటింపు చేయించారు. రైతులు వ్యవసాయ క్షేత్రాలకు ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. మనుబోతు మృతదేహం గల ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ విషయమై కొడిమ్యాల ఫారెస్ట్ రెంజర్ మొయినుద్దీన్‌ను సంప్రదించగా మనుబోతును చంపి తిన్నది పులి కాదని పులి అయితే తలపై దాడి చేస్తుందని అయితే మనుబోతు వెనుక వైపు గాయాలు కనిపించాయని తెలిపారు. మనోబోతు వ్యాధితో మృతి చెందితే కుక్కలు పీక్కుతున్నట్లు అనిపిస్తోందన్నారు. సీసీ కెమెరాలను పరిశీలించగా పులి సంచారం, చంపినట్లు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదని ఆయన తెలిపారు.

విద్యుదాఘాతంతో నెమలి మృతి

తిమ్మాపూర్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): మండ లంలోని రామకృష్ణకాలనీలోని ఉపగ్న హోమ్స్ వద్ద బుధవారం సాయంత్రం ఓ నెమలి విద్యుదాఘాతంతో మృతి చెందింది. నెమలి పైకి ఎగిరే క్రమంలో విద్యుత్ వైర్లు తగిలి మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. రోడ్డు వెళ్తున్న గ్రామస్థులు గమనించి వెంటనే అటవీ శాఖాధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

ఇల్లు విక్రయం పేరిట రూ.16.35 లక్షలు స్వాహా

● నకిలీ న్యాయవాదితో పాటు ముగ్గురి అరెస్టు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణంలోని జేపీనగర్‌కు చెందిన మచ్చ నారాయణకు తన కొడుకు డైవర్స్ కేసు కోర్టులో ఫైల్‌చేస్తానని నమ్మించిన నకిలీ న్యాయవాది అయిన ఏనుగు ఫణీందర్‌తో పాటు అతని భార్య ఆడెపు రజిత, మరో వ్యక్తి బొల్లి మార్కండేయలను అరెస్టుచేసినట్లు టౌన్ సీఐకృష్ణ తెలిపారు. సిరిసిల్లపట్టణం ఆటోనగర్‌కు చెందిన ఏనుగు ఫణీందర్ అనే నకిలీ న్యాయవాది మచ్చనారాయణ, అతని కుమారుడి విడాకుల కేసు వేస్తానని దగ్గరై ఇల్లు కొనుగోలు చేసినట్లు సంతకాలు తీసుకుని మోసం చేసాడన్నారు. ఇల్లు ఖాళీ చేయాలని బాధితులను వేధించడంతో బలవంతంగా నారాయణ వద్ద నుంచి 16.35 లక్షలు వసూలు చేశాడని సీఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి ముగ్గురుని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. ఫణీందర్ బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

చొప్పదండి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని కరీంనగర్‌రూరల్ ఎక్సైజ్ ఎస్‌ఐ విజయభాస్కర్ అన్నారు. మంగళవారం రుక్మాపూర్ మోడల్ స్కూల్‌లో మత్తుపదార్థాలతో కలిగే దుష్ప్రభావాలపైన నిర్వహించిన అవగాహనసదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు, ఎక్సైజ్‌సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో..
ఎస్ఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



జేఈఈ మెయిన్ పరీక్షల్లో సత్తా చాటిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో జోనల్ ఇన్‌ఛార్జి తిరుపతి

తిమ్మాపూర్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ 2025 ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారని విద్యాసంస్థల జోనల్ ఇన్‌ఛార్జి నేదూరి తిరుపతి అన్నారు. అల్గునూర్‌లో ఎస్సార్ జూనియర్ కళాశాలలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థకు చెందిన 150మంది విద్యార్థులు జాతీయస్థాయిలో మంచి పర్సంటైల్ సాధించారన్నారు. మెయిన్స్‌లో కొల్లూరి హాసిని, గోవిందారపు శివసాయి, ముదిగంటి రుశిశ్వర్‌రెడ్డి, దయ్యాల రాజ్‌కుమార్, పోగుల ఆశ్రిత, జవాజ సహస్ర, దొనకొండ సాయి, మేకల సంజన, చరణ్‌జోషి, కటకం శ్రీలేఖ 90 శాతానికిపైగా పర్సంటైల్ సాధించారన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్స్ అశోక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ నాగర్జునరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మారుతి, నరోత్తమ్‌రెడ్డి, హిహెచ్‌ప్రవీణ్‌రెడ్డి, ఏవో లక్ష్మీప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడ రాజన్నకు
యూఎస్ఏ భక్తురాలు మొక్కులు



భర్తతో కలిసి రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న యూఎస్ఏ భక్తురాలు పీటర్

వేములవాడ కల్చరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారికి యూఎస్ఏకు చెందిన పీటర్ అనే భక్తురాలు మొక్కులు చెల్లించుకుంది. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన వీరభద్రరావు అనేవ్యక్తిని వివాహం చేసుకుంది. ఈ సందర్భంగా శ్రీస్వామివారిని బుధవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి పీటర్ దర్శించుకుని కోడెమొక్కు చెల్లించుకుంది. తాము కుటుంబసభ్యులతో కలిసి యూఎస్ఏలోని సెటిల్ అయినట్లు తెలిపారు. తమ ఇంటి ఇలవేల్పు కావడంతోనే రాజన్న ఆలయానికి వచ్చినట్లు వీరభద్రరావు పేర్కొన్నారు.

అంజన్న భక్తుల గిరి ప్రదక్షిణ

మల్యాల, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రతి పౌర్ణమి రోజు కొండగట్టు అంజనేయస్వామి గిరులచుట్టూ నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణ బుధవారం నిర్వహించారు. హైదరాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయంలోని శివాలయం ప్రధానర్చకుడు సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో 25వసారి నిర్వహించిన ఈ గిరిప్రదిక్షణ నూతన మార్గంలో సాగింది. కొండగట్టు గుట్టచుట్టూ ప్రదక్షిణ కోసం మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఇటీవల రూ.3లక్షలు సొంతంగా అందించగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో మార్గం ఇటీవల పూర్తి అయింది. దీంతో బుధవారం ఈ మార్గంలో వందలాది మంది భక్తులు దిగువ కొండగట్టులో పూజలు నిర్వహించి ప్రదక్షిణ ప్రారంభించారు. అనంతరం కొండపైన స్వామి వారిని దర్శించుకున్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

నైపుణ్యాల అభివృద్ధి..
భవితకు మార్గదర్శి

- డిగ్రీ విద్యార్థులకు వరంగా మారిన టీఎస్‌కేసీ
- ఐటీ, నాన్ ఐటీ, బ్యాంకింగ్ ఉద్యోగాలకు విద్యార్థుల ఎంపిక



ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శిక్షణ

కోల్‌సిటీటౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని పేద విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వడంతో పాటు వారి భవితకు మార్గదర్శిగా నిలుస్తోంది తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ). గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పేద విద్యార్థులకు టీఎస్‌కేసీ వరంగా మారింది. సమైక్యాంధ్ర రాష్ట్రంలో 2005లో జవహర్‌లాల్ నాలెడ్జ్ సెంటర్‌గా ప్రారంభమైనప్పటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుంచి టీఎస్‌కేసీగా మారింది. విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించి వారికి కావాల్సిన మెటీరియల్ అందిస్తూ కొలువులు పొందే విధంగా టీఎస్‌కేసీ కృషి చేస్తోంది. డిగ్రీలోని బీకాం(జనరల్), బీకాం కంప్యూటర్స్, బీఏ, బీఎస్సీ తదితర గ్రూపుల్లోని విద్యార్థులకు రెగ్యులర్ క్లాసులతోపాటు మూడు నెలల పాటు అన్ని గ్రూపుల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నది.

● ప్రభుత్వ కళాశాలకే కంపెనీలు

సాధారణంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. డిగ్రీ విద్యార్థులకు ఆ అవకాశం లేదు. దీంతో ప్రభుత్వం టీఎస్‌కేసీ ద్వారా అవకాశం కల్పిస్తోంది. డిగ్రీ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇచ్చి పలు కంపెనీలు జాబ్‌మేళాలు నిర్వహించేలా చూస్తోంది. ఇప్పటి వరకు ఐటీ, నాన్‌ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా కంపెనీలలో విద్యార్థులు డిగ్రీ పూర్తికాగానే ఉద్యోగం సాధించారు



జాబ్‌మేళాలో ఎంపికైన విద్యార్థులు

● అనుభవజ్ఞులతో శిక్షణ

టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్ డెవలప్‌మెంట్‌తోపాటు, రీజనింగ్ అండ్ యాటిట్యూడ్, జనరల్ ఇంగ్లీష్, సామాజిక అంశాలపై అవగాహన, కరెంట్ ఎఫైర్స్, కంప్యూటర్ స్కిల్స్‌పై అనుభవజ్ఞులతో శిక్షణ ఇస్తారు. స్టేజ్ ఫియర్ ఎదుర్కోవడం, ఇంటర్వ్యూల భయం పోగొట్టేందుకు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. హైదరాబాద్, బెంగళూర్, పూణే ప్రాంతాల నుంచి ట్రైనర్స్‌ను తీసుకువచ్చి శిక్షణ ఇస్తున్నారు.

● టాస్క్‌తో మరో అడుగు...

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్(టాస్క్)తో డిగ్రీ విద్యార్థుల భవితకు మరో అడుగు ముందుకు వేసింది. హైదరాబాద్, బెంగుళూర్ వంటి ప్రాంతాలకు వెళ్లి రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు పెట్టి చదివే స్తోమత లేని రూరల్ ఏరియా డిగ్రీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు టాస్క్ ఉచితంగా పలు కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నది. మొదట విద్యార్థులు టాస్క్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కళాశాలలో ప్రత్యేకంగా ట్రైనర్ శిక్షణ ఇస్తారు. బీటెక్ చదివిన వారితో సమానంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నది. పోటీ పరీక్షలకు సంబంధించిన వివరాలను తెలియజేయడంతో పాటు వాటికి సంబంధించిన మెటీరియల్స్‌ను ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నది.

విద్యార్థులకు ప్రయోజనం

- డాక్టర్ జైకిషన్ ఓజా, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖని



టీఎస్‌కేసీ, టాస్క్‌తో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎంతో ప్రయోజనం. రెగ్యూలర్ సిలబస్‌తోపాటు టీఎస్‌కేసీ ద్వారా ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నాం. వివిధ ప్రాంతాల నుంచి ట్రైనర్స్ వచ్చి ప్రైవేట్ కంపెనీలలో ఏవిధంగా ఇంటర్వ్యూలను ఎదుర్కొవాలి, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తదితర అంశాలపై థియరీ తరగతులతోపాటు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించి జాబ్‌మేళాలను నిర్వహిస్తుంది.

● పేద విద్యార్థుల ఉపాధి కల్పనకు

- డాక్టర్ జి సుబ్బారావు, కోఆర్డినేటర్, టీఎస్‌కేసీ, టాస్క్ ప్రభుత్వ డిగ్రీకళాశాల, గోదావరిఖని



పేద విద్యార్థులకు ఉద్యోగాల కల్పించేందుకు వారికి కావాల్సిన కమ్యూనికేషన్స్ స్కిల్ తదితర అంశాలపై టీఎస్‌కేసీ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ బాధ్యతను నిర్వహించడం గౌరవంగా భావిస్తున్నా. శిక్షణ ఇవ్వడం, ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించే క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, టీఎస్‌కేసీ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు.

టీఎస్‌కేసీ కెరియర్‌కు ఎంతో దోహదపడింది.

- రుక్షిత, ఎన్‌టీపీసీ



2021లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, 2023లో కాకతీయ యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశాను. టీఎస్‌కేసీ ద్వారా తీసుకున్న శిక్షణ నా కెరియర్‌కు ఎంతో దోహదపడింది. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో లాబోరేటరీ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తున్నాను. టాస్క్ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్, అర్థమెటిక్స్ చాలా ఉపయోగపడ్డాయి.

సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా చేస్తున్నా...

- జక్కుల ప్రేమ్‌సాయి, గోదావరిఖని



గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2017-2020లో బీఎస్సీ ఎంపీసీఎస్ పూర్తి చేశాను. టీఎస్‌కేసీ ద్వారా తీసుకున్న శిక్షణ నాకు ఎంతో ఉపయోగపడింది. ప్రస్తుతం సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఛత్తీస్‌గఢ్ దంతేవాడలో పనిచేస్తున్నా. టీఎస్‌కేసీ నా కెరియర్ అభివృద్ధికి చాలా ఉపయోగపడింది.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

- మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి

వేములవాడ కల్చరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్ర జ్యోతి): వేములవాడలో ఈనెల 25వ తేది నుంచి 27వ వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, గత సంవత్సరం మహాశివరాత్రి జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తిన సమస్యలను పరిష్కరించుకుని ముందుకు సాగుతామని రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయపరిసరాల్లో నిర్వహించే కోడె క్యూలైన్, ఉచితటిఫిన్, భోజనం, లడ్డూ కౌంటర్, సులబ్ కాంప్లెక్స్, పార్కింగ్ ఏరియా, చలువ పందిళ్ల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈనెల 25,26,27వ తేదిల్లో నిర్వహించే మహాశివరాత్రి జాతరకు భక్తులు పెద్దసంఖ్యలో రానున్నారని తెలిపారు. సుమారు నాలుగు లక్షల మంది వరకు భక్తులు రానున్నారని అన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే సామాన్య భక్తులకు ఇబ్బందులు తలె త్తకుండా పకడ్బందీ ఏర్పాట్లను దగ్గరుండి చూసుకో వాలని అన్నారు. గతంలో జరిగిన ఇబ్బందులు ఏమైనాఉంటే వాటినిసరి దిద్దుకుని ముందుకుసాగాలని సూచించారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలనుఅందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. భక్తులు శ్రీస్వామివారిని దర్శించుకునే సమయంలో క్యూలైన్‌లోఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుం టున్నామన్నారు. మహాశివరాత్రిని వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులసమన్వయంతో ముందుకువెళుతున్నామని తెలిపారు. ఆయనవెంట ఈఈ రాజేష్, డీఈ రఘునందర్, ఏఈవోశ్రావణ్ పర్యవేక్షకులు వరినర్సయ్య, సంజీవరావు తదితరులు ఉన్నారు.



క్యూలైన్‌లను పరిశీలిస్తున్న రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి

ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ నిల్

- నేటితో ముగియనున్న గడువు

కరీంనగర్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో ముగియనుందని, బుధవారం అభ్యర్థులెవరూ ఉపసంహరించుకోలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గంలో 100 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, పరిశీలనలో 32 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, 68మంది అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 17మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరినామినేషన్ తిరస్కరణకు గురైందని, 16మంది నామినేషన్లు సరిగా ఉన్నట్లు ప్రకటించామని పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం మధ్యాహ్నం 3గంటలకు ముగియనున్నట్లు వెల్లడించారు.

మెట్ట ప్రాంతానికి
గోదావరి జలాలు

- మల్కపేట జలాశయం నుంచి సాగు నీటి విడుదలకు సన్నాహాలు
- 9వ ప్యాకేజీ కాల్వ పనులు ముమ్మరం
- అన్నదాతల్లో ఆనందం



కాల్వలోని ముళ్లపొదలను తొలగిస్తున్న ట్రాక్టర్

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రెండుమూడు రోజుల్లో మెట్ట ప్రాంతానికి గోదావరి జలాలు చేరుకోనున్నాయి. ఇందుకోసం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి ఎగువ మానేరు జలాశయం వరకు చేపట్టిన తొమ్మిదవ ప్యాకేజీ కాల్వ ద్వారా సాగు నీటిని అందించి పంటలు ఎండిపోకుండా చూడాలని ఇటీవల రైతులు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాలకు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సర్కారు మల్కపేట జలాశయం నుంచి 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. నీటి పారుదల శాఖ అధికారులు కాల్వల్లోని ముళ్ల పొదలు, మరమ్మతు పనులను ముమ్మరం చేశారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి మెట్ట ప్రాంతానికి గోదావరి జలాలు అందించేలా సన్నాహాలు చేస్తున్నారు. సాగునీరు విడుదల చేస్తారనే సమాచారంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

● యుద్ధ ప్రాతిపదికన పనులు

గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని నీటి వనరులన్నీ నిండాయి. దాంతో సుమారు 16850 ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరి పంటలను సాగుచేశారని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఎండలు ముదరడంతో నీటి వనరుల్లో నీరు తగ్గిపోయింది. బోరుబావులు సైతం ఏకధాటిగా నీరు పోయకపోవడం వల్ల మండలంలోని బుగ్గరాజేశ్వరతండా, దేవునిగుట్టతండా, రాచర్లగొల్లపల్లి, తిమ్మాపూర్, అక్కపల్లి తదితర గ్రామాల్లో సాగు చేసిన వరి పంటలు పగుళ్లు బారుతున్నారు. కళ్ల ముందే 400 ఎకరాల విస్తీర్ణంలోని పొలాలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా సాగు నీటిని అందించి పంటలను రక్షించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ నాయకులు, రైతులు ఇటీవల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సర్కారు మల్కపేట జలాశయం నుంచి 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా సాగు నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు పనులను ముమ్మరం చేశారు. సుమారు 18.3 కిలోమీటర్ల పొడవు ఉన్న కాలువలో ముళ్లపొదలు, చెత్తాచెదారం తొలగిస్తున్నారు. రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

పంటలు ఎండిపోకుండా చూడాలి..

- ప్రభునాయక్, రైతు, కిష్టునాయక్‌తండా



నాకున్న మూడు ఎకరాల్లో వరి పంటను సాగు చేశా. బోరు బావుల్లో నీరు అడుగంటడం వల్ల పొలానికి నీరు అందడం లేదు. ఎకరం పొలం పగుళ్లు చూపింది. 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా నీటిని విడుదల చేసి పంటలు ఎండిపోకుండా చూడాలి.

సాగు నీటిని అందించాలని విన్నవించాం..

- దొమ్మాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేసిన వరి పొలాలు పగుళ్లు చూపుతున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లాం. స్పందించిన వారు ప్రభుత్వానికి నివేదించారు. మల్కపేట జలాశయం నుంచి 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా నీటి అందించి పొలాలు ఎండిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

నీటి విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నాం

- కిషోర్, ఈఈ, 9వ ప్యాకేజీ

మల్కపేట జలాశయం నుంచి ఎగువ మానేరు జలాశయం వరకు 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా సాగు నీరును అందించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదించారు. మల్కపేట జలాశయంలో 1 టీఎంసీ నీరు నిల్వ ఉంది. ఎగువ మానేరు జలాశయం వరకు నీటిని విడుదల చేయాలంటే శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి మరో 0.5 టీఎంసీ నీరు అవసరం ఉంటుంది. అందుకు ప్రభుత్వ అనుమతి తీసుకునేలా ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారు. 9వ ప్యాకేజీ కాల్వను శుభ్రంచేయడంతో పాటు మట్టిని తొలగించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నాం.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సుకు
ప్రధానోపాధ్యాయుడి ఎంపిక



అభయ్‌రాజ్

రాయికల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర-స్థాయి సైన్స్‌సదస్సుకు మండలంలోని కుమ్మరిపెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్‌రాజ్ ఎంపికైనట్లు జిల్లాసైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు. "మనచుట్టూ ఉన్న ప్రపంచంలో విజ్ఞానశాస్త్రం" అనేఅంశంపై రాష్ట్రవ్యాప్తంగా పరిశోధనాపత్రాలు ఆహ్వానించగా జగిత్యాల జిల్లా నుంచి అభయ్‌రాజ్ రూపొందించిన పరిశోధనాపత్రం ఎంపికైంది. ఈనెల 28న రాష్ట్ర విద్యాశిక్షణా పరిశోధనాసంస్థలో రూపొందించిన "ప్రయోగశాలగా వంటశాల" పరిశోధనా పత్రం ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్‌ను జిల్లా విద్యాధికారి కె.రాము, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రమేష్, మండల అధ్యక్షుడు అంతడుపుల గంగరాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జగిత్యాలరూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల మండలం అంబారిపేట, తాటిపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం తదితర వైదికక్రతువులు నిర్వహించారు. జగిత్యాలమండలం అంబారిపేట గ్రామంలోని శ్రీవెంకటేశ్వర ఆలయంనందు మొదటిసారిగా గిరిప్రదక్షిణ ప్రారంభించారు. స్వామివారి నామస్మరణతో ఆలయమంతా మారుమ్రోగింది.

ఎరువుల కొరత లేదు.. ఆందోళన చెందవద్దు..

- సురేష్‌రెడ్డి, వ్యవసాయాధికారి, ఇల్లంతకుంట



ఆంధ్రజ్యోతి : మండలంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయా?

వ్యవసాయాధికారి: మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయి. కొరత ఉందనే వదంతులు నమ్మ వద్దు.

ఆంధ్రజ్యోతి : మండలంలో యాసంగి సాగు ఎంతమేర చేశారు?

వ్యవసాయాధికారి : మండలంలో యాసంగిలో 24వేల ఎకరాల్లో వరి, 1080 ఎకరాల్లో పొద్దుతిరుగుడు, 1050 ఎకరాల్లో మొక్క జొన్న సాగేచేశారు.

ఆంధ్రజ్యోతి: వరి ఏ దశలో ఉన్నది. రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వ్యవసాయాధికారి: ప్రస్తుతం పిలకదశ నుండి బిర్రు పొట్ట దశలో ఉంది. వరిపంటలో కాండం తొలుచు పురుగు గమనించినట్లయితే వేప నూనె 1500పీపీఎం ఎకరానికి 350 మిల్లీలీటర్ల చొప్పున పిచికారి చేయాలి. ఎకరం వరిపంటకు 25కిలోల యూరియా, 15 కిలోల పొటాష్‌ను పైపాటుగా మూడు ధపాలుగా వేసుకోవాలి

ఆంధ్రజ్యోతి : అగ్గితెగులు నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి?

వ్యవసాయాధికారి: అగ్గితెగులు నివారణకు ట్రై సైక్లోజోల్ 0.6గ్రాములు లీటరు నీటికి కలిపి లేదా టుబుకనజోల్ ఫ్లస్‌ట్రై ఫ్లాక్సిస్ట్రోబిన్ 240 గ్రాములు పిచికారి చేయాలి.

- ఇల్లంతకుంట (ఆంధ్రజ్యోతి)

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- పోలీస్ శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం పాత్ర కీలకం - ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు జిల్లా ఆర్మ్‌డ్ విభాగం కూడా సమర్థవంతంగా పనిచేస్తోందని ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు. సాయుధ దళాల వార్షిక పునశ్చరణ (మోబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పోలీస్‌కార్యాలయంలో పరేడ్ మైదానంలో సాయుధ దళ పోలీసుల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఆర్మ్‌డ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్ళను ఎదుర్కోవడానికో సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఆర్మడ్ రిజర్వ్ సాయుధ దళాలు యాన్యువల్ మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా సిబ్బందికి,అధికారులకు ఆర్మ్‌డ్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, పిసనర్, క్యాష్ ఎస్కార్ట్‌లు, లాఅండ్‌ఆర్డర్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ, శారీరక దారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవడానికి మొబిలైజేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యాజీవితంలో వ్యాయామం, యోగా భాగం చేసుకుంటూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని అన్నారు. అయన వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు మధుకర్, రమేష్, యాదగిరి, ఆర్ఎస్ఐలు శ్రవణ్‌యాదవ్, రమేష్, సాయి కిరణ్, దిలీప్, రాజు, జునైద్, సిబ్బంది ఉన్నారు.


సిరిసిల్ల సర్ధాపూర్ బెటాలియన్‌లో ఫైరింగ్ శిక్షణ పొందుతున్న పోలీసులు

అధునాతన టెక్నాలజీతో మెరుగైన సేవలు అందించాలి

- ఫైరింగ్ శిక్షణలో ఎస్పీ..

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : అధునాతన టెక్నాలజీతోనే పోలీసులు ప్రజలు మెరుగైన సేవలను అందించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్ధాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్‌లో బుధవారం జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక మొబిలేషన్‌లో భాగంగా ఫైరింగ్ శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటు అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలన్నారు. సిబ్బంది వృత్తినైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ శిక్షణలు ఉపయోగపడుతాయన్నారు. శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతల పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ శిక్షణలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మురళీకృష్ణ, సీఐలు, ఆర్‌లు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

కోడికి కష్టకాలం...

(5వ పేజీ తరువాయి)

వరకు ధర పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. బర్డ్‌ఫ్లూ దెబ్బకు జిల్లాలో నాటుకోళ్లకు భారీగా డిమాండ్ పెరిగింది. జిల్లాలో 1.27 లక్షల వరకు నాటుకోళ్ల పెంపకాలు జరుగుతున్నాయి. ఇటీవల డీఆర్‌డీఏ ద్వారా కూడా నాటుకోళ్ల పెంపకం చేపట్టారు. నాటుకోడి కిలో మాంసం ధర రూ 800 వరకు అమ్ముతున్నారు. మార్కెట్‌లో పొట్టేలు, మేక మాంసం రూ 750 నుంచి రూ 800 వరకు ధర ఉంది. నాటుకోడి ధర ఎక్కువగా ఉన్నా బర్డ్‌ఫ్లూ భయా నికి బాయిలర్ బదులు నాటుకోడి వైపే చికెన్ ప్రియులు మొగ్గు చూపుతున్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు బర్డ్‌ఫ్లూ వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నారు.

అడ్డదారిలో వచ్చారనడం హాస్యాస్పదం..

- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు ప్రకాష్

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఉద్యమంలో పోరాటాలు చేసిన కేకే మహేందర్‌రెడ్డి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సిరిసిల్ల ఎమ్మెల్యేగా పోటీ చేసే సమయంలో అడ్డదారిలో వచ్చింది మీ నాయకుడేనని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిన్నటి రోజు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అడ్డదారుల వచ్చిందంటూ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంను చీత్కరించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అధిగమిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడానికి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చాక కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడిచింది బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ కులగణనను చేపట్టారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు ఒకేరోజు సమగ్ర సర్వే చేపట్టి వివరాలను వెల్లడించలేదని ఆరోపించారు. బీసీ కులగణనను చేపట్టి స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజరేషన్లు అమలు చేయాలని లేని పక్షంలో అవాకులు చెవాకులు పేలడం మానాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మాజీ కౌన్సిలర్ రాగుల జగన్, సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరేళ్ళ శ్రీకాంత్‌గౌడ్, నాయకులు భీమారపు శ్రీనివాస్, చెన్నమనేని కమలాకర్‌రావు, గుండ్లపెల్లి గౌతమ్, గడ్డం కిరణ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేది కాంగ్రెస్ పార్టీయే..

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేది కాంగ్రెస్ పార్టీయే అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని వైశ్యభవనంలో బుధవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన నరేందర్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నాయకులు అంతగిరి వినయ్‌కుమార్, ప్రసాద్, నాయకులు కరివెద కర్నాకర్‌రెడ్డి, కిషోర్, మామిడి నరేష్, రాజేశం, రజనీకాంత్, నర్సింగం, నర్సింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, జమాల్, జెట్టి మల్లేశం, బెజ్జంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి..

- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినపల్లి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని పార్టీ ఆఫీసులో బోయినిపల్లి మండల బీఆర్ఎస్ నాయకుల కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటినుంచే కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

నాయకులంతా సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

'బీసీ సమాజాన్ని మోసం చేస్తున్న ముఖ్యమంత్రి'

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని బీసీ సమాజాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ యువసేన నాయకులు ఆరోపించారు. బుధవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ ప్రజలను మోసంచేస్తున్న కాంగ్రెస్ పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ సమాజం తిరగబడాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీ జనాభ 51 శాతం, మైనార్టీ బీసీ జనాభ 10 శాతం ఉంటే బీసీ కులగణనతో బీసీలను 10 శాతం జనాభను తగ్గించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. సమావేశంలో మెంగని మనోహర్, జక్కుల యాదగిరి పాల్గొన్నారు.

రాజీనామా చేయాలి..

ముస్తాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని ఎమ్మెల్యే కేటీఆర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ ఎక్కడో సభలు పెట్టి మాట్లాడటం కాదని, సిరిసిల్ల నియోజకవర్గానికి ఇచ్చిన హామీలెన్నీ, నెరవేర్చిన హామీలెన్ని అని ప్రశ్నించారు. కెకె మహేందర్‌రెడ్డిని విమర్శించే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, రాంరెడ్డి, తలారి నర్సింలు, కొప్పు రమేశ్,మహేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,షాదుల్ పాప, అన్నం శ్రీధర్‌రెడ్డి, మున్నా, అనమేని రాజు, గోవర్ధన్‌నాయక్, భాను కొండయ్య, నవీన్ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడి నీతులు మాట్లాడడం సరికాదు..

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడి అధికారం కోల్పోవడంతో నీతులు మాట్లాడడం సిగ్గుచేటని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య వ్యక్తిగతంగా నాయకులను విమర్శిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయంలో బీఆర్ఎస్ నాయకులు భూకబ్జాలు, ఇసుక మాఫియాకు పాల్పడి అందిన కాడికి దోచుకున్నారని ఆరోపించారు. తప్పులను కప్పి పుచ్చుకోవడంతో పాటు ఉనికి కాపాడుకునేందుకు ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకోవాలని నర్సయ్య సూచించారు. సమావేశంలో నాయకులు లక్ష్మారెడ్డి, గిరిధర్‌రెడ్డి, సాహెబ్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, బాలయ్య, తిరుపతి రెడ్డి, బాబు, మల్లేశం, బాల్‌రెడ్డి, రాములు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నుంచి బహిష్కరణ

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు జిల్లా కమిటీ బుధవారం ప్రకటించింది. జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో అధ్యక్షుడిగా ఎన్నుకున్న రాకేష్ ఎస్ఎఫ్ఐ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడంతోపాటు ఎస్ఎఫ్ఐకి నష్టం కలిగించే విధంగా పనిచేయడంతో బహిష్కరించామని తెలిపారు. ఇకనుంచి అతనికి ఎస్ఎఫ్ఐతో సంబంధాలు లేవని జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు జూలపల్లి మనోజ్‌కుమార్, గుండెల్లి కళ్యాణ్‌లు తెలిపారు.

ఘనంగా గోవిందరాజుల స్వామి కల్యాణం

చందుర్తి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సనుగుల శివారులోని గుట్టపై వెలసిన శ్రీ గోవిందరాజులస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి శోభలత-గోవిందరావు దంపతులు శ్రీస్వామివారి కల్యాణోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెల్కల తిరుపతి, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు లింగంపెల్లి కరుణాకర్, చింతపంటి రామస్వామి, బొజ్జ మల్లేశం, భీమారాజు కనకరాజు, ధర్మపురి శ్రీనివాస్, చిలుక అంజిబాబు, గంగం మహేష్, శత్రులాల్, ఎగోళం అంజయ్య, ముస్కు ముకుదరెడ్డి, చిరంజీవి, సురేందర్ రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు

ఎస్పీ దంపతుల పూజలు..

సనుగుల గ్రామం శివారులోని శ్రీగోవిందరాజుల స్వామిని ఎస్పీ అఖిల్ మహాజన్ సతిసమేతంగా బుధవారం రాత్రి దర్శించుకున్నారు. మాఘ పౌర్ణమి సందర్భంగా గోవిందరాజు స్వామి కల్యాణం జరగగా ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు స్వామివారిని రాత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణదాత దంపతులు ఉప్పుగంటి-శోభలత గోవిందరావులు ఎస్పీ దంపతులను ఘనంగా సన్మానించారు. స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంజయ్య తదితరులు ఉన్నారు.

రుద్రంగిలో గండి వేంకటేశ్వరస్వామి జాతర


గండి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఆది శ్రీనివాస్

రుద్రంగి, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగి మండల కేంద్రం శివారులోని గండి వేంకటేశ్వరస్వామి వారి జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా స్వామి వారిని ఉదయం నుంచి భక్తులు భారీగా దర్శించుకున్నారు. ముందుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నియోజకరవర్గ ఇన్‌చార్జి చలిమెడ లక్ష్మీనర్సింహారావు బీఆర్ఎస్ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గంగం మహేష్, మంచె రాజేశం, గండి నారాయణ, తర్రె లింగం, ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, దయ్యాల కమాలాకర్, చెప్యాల గణేష్, గండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వేణుగోపాలస్వామి కల్యాణం

ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బందనకల్‌లో గల శ్రీవాసుదేవాశ్రమంలో శ్రీరుక్మిణీ వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా బుధవారం నిర్వహించారు. ఆలయ అర్చకులు రేపాక శర్మ, రాజేందర్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సావాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కట్న కానుకలు సమర్పించుకున్నారు. ఒడి బియ్యం పోశారు. అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


వాసుదేవాశ్రమంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా మడేలేశ్వర స్వామి బోనాలు

ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి బోనాలు, పోచమ్మ బోనాలు పెద్దఎత్తున తీశారు. బైండ్లవారి ఆటలు, శివ సత్తుల పూనకాల మధ్య బోనాలు తీశారు. మడేలేశ్వర స్వామి ఆలయం వద్ద ఒడిబియ్యం పోశారు. నూతనంగా నిర్మించిన మడేలేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రాణ ప్రతిష్ఠా, యంత్ర ప్రతిష్ఠవిగ్రహ ప్రతిష్ఠాపనోత్సావాల్లో భాగంగా మహిళలు బోనాలతో ఊరేగింపుతీశారు.సంఘం సభ్యులు హనుమయ్య, దేవయ్య, మీరుదొడ్డి భాను, నర్సింలు, కనకయ్య పాల్గొన్నారు.


ముస్తాబాద్‌లో బోనాలతో వెళుతున్న మహిళలు

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపు..

ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని ముస్తాబాద్ ఎస్సై సీహెచ్ గణేశ్ పేర్కొన్నారు. మండలంలోని గూడెంలోగల ఎల్లమ్మ ఆలయానికి గ్రామానికి చెందిన కోల పర్శ రాములు, లింగంపెల్లి దేవయ్యలు రూ 25 వేల విలువ చేసే సీసీ కెమెరాలను సమకూర్చగా ఎస్సై గణేశ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వందమందితో సమానమని నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకు నేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు లింగంపెల్లి ఎల్లాగౌడ్, ఎల్లయ్య, దేవయ్య, లక్ష్మీపతి, యాదగిరి, శ్రీనివాస్, పర్శ రాములు, రాజు, అక్షయ్‌గౌడ్, ప్రసాద్, అజయ్, రాజు, శశి, సిద్దు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలుగా బరిలో ఉంటాం..

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రశ్నించే గొంతుకలుగా తాము బరిలో ఉంటున్నామని తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌ల పెండింగ్ బిల్లును విడదల చేయకుండా పట్టభద్రుల కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళుతున్నందుకు నిరసనగా తాజా మాజీ సర్పంచ్‌ల జేఏసీ నుంచి పట్టభద్రుల కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటి చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 5వేల మంది తాజా మాజీ సర్పంచ్‌లం ఉన్నామని, వారు వారి గ్రామాల్లో విధిగా కనీసం 30 ఓట్లు వేయిస్తే మొత్తం కనీసం లక్ష యాభై వేల ఓట్లు పడితే అధికార పార్టీని ఓడగొట్టగలమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులు మానుకొని మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తాజా మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా నాయకులు దుమ్మ అంజయ్య, తాడేపు ఎల్లం, దోమకొండ ఎల్లం పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కరుణాకర్

దోపిడీ పాలనను ప్రజలు మరిచిపోవడానికి దొంగమాటలు

తంగళ్లపల్లి (సిరిసిల్ల రూరల్), ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీఆర్ఎస్ దోపిడీ పాలనను ప్రజలు మరచిపోవడానికి ఆ పార్టీ నేతలు దొంగమాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రాజీనామా చేయడంతో పాటు మాజీ మంత్రి హరీష్‌రావులు రైతులకు క్షమాపణలు చేప్పాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లకు అన్నిరంగాల్లో అన్యాయం చేసిన కేటీఆర్ కొడంగల్‌కు పోయి సీఎం రేవంత్‌రెడ్డిని రాజీనామా చేయాలని కోరడం సిగ్గుచేటన్నారు. కేటీఆర్‌కు దమ్మృంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలన్నారు. ఇప్పటికైనా రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సేవలను గుర్తించి రైతులకు హరీష్‌రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అసత్యపు మాటలు మాట్లాడడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, మాజీ ఎంపీటీసీ లింగాల భూపతి, డైరెక్టర్ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు మోర లక్ష్మీరాజం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేశంయాదవ్, నాయకులు జూపెల్లి రాజేశ్వర్‌రావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,గుగ్గిళ్ల భరత్, అభి నయ్, చంద్రరెడ్డి, బండి పర్శరాం పాల్గొన్నారు.

చెరువుల్లోకి మల్లన్న సాగర్ నీరు..


మత్తడి దూకుతున్న చెరువు

ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మద్దికుంట గ్రామంలో గల ఊర చెరువులోకి మల్లన్న సాగర్ నీళ్లు బుధవారం చేరి మత్తడి దూకుతున్నాయి. వేసవి సమీపించడం... భూగర్భ జలాలు క్రమంగా అడుగంటడంతో రైతులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి మండలంలోని పలు చెరువులను కుంటలను మల్లన్నసాగర్ నీటి ద్వారా నింపాలని విజ్ఞప్తి చేయగా నీటిని విడుదల చేశారు. దీంతో మద్దికుంటతోపాటు ముస్తాబాద్ లింగంగుంట పెద్ద చెరువు నిండనున్నాయి. రైతులు, ప్రజలు కేకే మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

తంగళ్లపల్లి (సిరిసిల్ల రూరల్), ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మండెపల్లి శివారులో ఉన్నా కేసీఆర్ నగర్ కాలనీలో ఉన్న జనాభాకు అనుగుణంగా ఓటరు జాబితాను పరిగణనలోకి తీసుకోని కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటుచేయాలని సీపీఐ జిల్లాకార్యదర్శి గుంటి వేణు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బుధవారం ఎంపీడీవో లక్ష్మీనారాయణకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలను మండెపల్లి శివారులో 1320 నిర్మించి లబ్దిదారులకు పంపిణీ చేసిందన్నారు. కాలనీలో 6200 జనాభా ఉంటుందని, సిరిసిల్ల నుంచి ఈ కాలనీకి 1340 మంది ఓటరు లిస్ట్‌లో అడ్రస్‌లు మార్చుకున్నారని రాబోయే పంచాయతీ ఎన్నికల్లోపు కేసీఆర్‌నగర్‌ను గ్రామపంచాయతీగా మార్చు చేయాలని కోరారు. రాజ్‌కుమార్, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.